ప్రజాశక్తి
శనివారం 19 అక్టోబర్ 2024
5
అనంతపురం

విద్యుత్‌శాఖ ఎస్ఇకి వినతిత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మద్యంపై ఉన్న శ్రద్ధ సాగునీటిపై లేదు..



తాడిపత్రి మండలంలో నిర్వహించిన బస్సుయాత్రలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్

ప్రభుత్వ తీరుపై సిపిఎం నాయకుల ఆగ్రహం
అనంత రైతాంగం బతకాలంటే సాగునీరు కావాలి
నాలుగో రోజు కొనసాగిన సిపిఎం బస్సు యాత్ర

ప్రజాశక్తి - పుట్లూరు, నార్పల, శింగనమల, బుక్కరాయసముద్రం. తాడిపత్రి, గార్లదిన్నె

రాష్ట్ర ప్రభుత్వానికి మద్యంపై ఉన్న శ్రద్ధ సాగునీటిపై లేదని సిపిఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంత రైతాంగం బతకాలంటే సాగునీరు కావాలని అన్నారు. సాగునీటి కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్రలో భాగంగా 4వ రోజు శుక్రవారం జిల్లాలోని పుట్లూరు, తాడిపత్రి, నార్పల, శింగనమల, బుక్కరాయసముద్రం, గార్లదిన్నె మండలాల్లో కొనసాగింది. ఆయా ప్రాంతాల్లో సిపిఎం నాయకులు కాలువలను పరిశీలించి రైతులు, ప్రజలతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, రాష్ట్ర నాయకులు ఓబులు మాట్లాడుతూ సుబ్బ రాయసాగర్‌తో పాటు పుట్లూరు, యల్లనూరు మండలాల్లోని చెరువులకు నీటిని విడుదల చేయాలన్నారు. హెచ్ఎల్సీ ఆధునికరణ పనులు చేపట్టి ఉంతకల్లు రిజర్వాయర్ నిర్మించి అక్కడి నుండి కాలువ వెడల్పు చేసి జిల్లాకు రావాల్సిన కోటా తీసుకుని పిల్ల కాలువలు ఏర్పాటు చేసి ఆయకట్టుకు చెరువులు, కుంటలకు సాగునీరు ఇవ్వాలన్నారు. కాలువ గట్ల భద్రతకు, తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహణకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తుంగభద్ర డ్యాం మూడుసార్లు నిండినా ఇక్కడి రిజర్వాయర్లకు మాత్రం నీళ్ల తీసుకురాలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మందు ఎలా అమ్మాలి, ఇసుక ఎలా అమ్మాలి, లడ్డులో ఏమి జరిగిందంటూ ఒకరి మీద ఒకరు దూషణలు చేసుకుంటున్నారే తప్ప రైతులు, వ్యవసాయ కార్మికులు, పేదల పరిస్థితులు పట్టించుకోవటం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు మారుతున్నా పాలకుల్లో రైతాంగంపై ఉన్న విధానాలు మారడం లేదన్నారు. శ్రీశైలం డ్యాంలో వేల టీఎంసీల నీరు వృథా అయిందన్నారు. దాదాపు 15 లక్షల క్యూసెక్కుల నీరు పోతున్నా దానిని ఎలా వినియోగించుకోవాలో ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రతి ఎకరాకి నీరు ఇచ్చి రైతాంగాన్ని, రైతు కూలీలను ఆదుకునేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి రాగానే వాటిని విస్మరిస్తున్నారని అన్నారు. తాడిపత్రి చుట్టుపక్కన పరిశ్రమలు ఉన్నప్పటికీ అందులో పనిచేసే కార్మికులకు అరకొర వేతనాలతో సరిపెడుతున్నారన్నారు. వేతనాలు పెంచాలని అడిగితే బెదిరింపులు, తొలగింపులు చేస్తున్నారని విమర్శించారు. తుంగభద్ర డ్యామ్ కు ఇప్పటికే ఉన్న గేట్లు దాదాపు 70 ఏళ్ల క్రితం వేసినవని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని నిపుణులు హెచ్చరించినా పాలకులు పట్టించుకోవటం లేదన్నారు. తాడిపత్రి ప్రాంతంలో పెన్నా నది నుంచి ఇసుకను ఎడతెరిపి లేకుండా తరలిస్తున్నారని అన్నారు. నార్పలలో తాగునీటికి తీవ్ర ఇబ్బందికరంగా మారిందని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని అన్నారు. పిఎబిఆర్ కుడికాలువ కింద ఉన్న 49 చెరువులకు నీరు అందించి ఐదవ డిస్ట్రిబ్యూషన్ బైపాస్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు భూములకు నీరు అందించి రైతులు అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు. సాగునీటి విషయంపై ఈ నెల 21వ తేదీన జరిగే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి రైతులు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల రంగయ్య, ఓ నల్లప్ప, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, జగన్మోహన్‌రెడ్డి, కెవిపిఎస్ నాగరాజు, నాయకులు రాజారామిరెడ్డి, సూరి, వెంకట చౌదరి, శ్రీనివాసులు, పుల్లన్న, ప్రభాకర్, రామాంజనేయులు, భాస్కర్, కుళ్లాయప్ప, సూర్యప్రకాష్, శ్రీనివాసులు, చెన్నారెడ్డి, రాముడు, మల్లిఖార్జున తదితరులలతో పాటు అధికసంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

నేడు బస్సుయాత్ర ఇలా..

కుడేరు :	11.00గం॥
ఒడ్డుపల్లి –	12.20గం॥
సనప –	1.10గం॥
అయ్యవారిపల్లి–	1.40గం॥
రాప్తాడు –	2.10గం॥
హంపాపురం –	3.00గం॥
కందుకూరు –	3.40గం॥
మన్నీల –	4.30గం॥
ఆకుతోటపల్లి.	5.30గం॥

బుక్కరాయసముద్రం మండలంలో పంట పొలాల పరిశీలనలో సిపిఎం నాయకులు

ట్రూ ఆప్ ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ఇంధన సర్దుబాటు పేరుతో ట్రూ ఆప్ ఛార్జీలు వసూలు చేయడం దుర్మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్. నాగేంద్ర కుమార్ విమర్శించారు. ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజల మీద భారాలు వేయడాన్ని నిరసిస్తూ ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ కార్యాలయం వద్ద సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ సంస్థ చీఫ్ ఇంజనీర్ సంపత్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూకూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు కూడా గడవకనే ఇచ్చిన మాట తప్పుతోందన్నారు. ఇచ్చిన హామీలను ఉల్లంఘించి ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో జనం మీద భారాలు వేయడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. జగన్ ప్రభుత్వం ఇదే రకంగా సాగించడం వలన జనం ఆ ప్రభుత్వాన్ని గద్దె దించారని గుర్తు చేశారు. దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తామని చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చి గత ప్రభుత్వ విధానాలనే అవలంభిస్తున్నారని విమర్శించారు. పరిస్థితి ఇలానే కొనసాగితే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వం విద్యుత్తు స్వల్ప కాలపు కొనుగోలు పేరుతో రూ. 6వేల కోట్లు ప్రజల మీద భారం వేసిందని గుర్తు చేశారు. మారిన చంద్రబాబును చూస్తారని పదేపదే గత ఎన్నికల సందర్భంగా చెప్పిన బాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటారా లేదా అనేది ప్రజలు గమనిస్తున్నారన్నారు. విద్యుత్‌భారాలు వేసేటప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, నగర నాయకులు బాలకృష్ణ, ప్రకాష్ రెడ్డి, మసూద్ వలి, వెంకటేష్, రాము,లక్ష్మీనారాయణ, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు

సర్టిఫికెట్ అందజేస్తున్న విసి హెచ్. సుదర్శనరావు

భూగర్భ నీటికాలుష్య నివారణకు మెంబరిన్ టెక్నాలజీ

జెఎన్‌టియు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు
ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి - అనంతపురం

భూగర్భ నీటి కాలుష్య నివారణకు మెంబరిన్ టెక్నాలజీ దోహద పడుతుందని అనంతపురం జేఎన్టీయూ ఇన్‌ఛార్జి విసి ఆచార్య హెచ్ సుదర్శనరావు పేర్కొన్నారు. అనంతపురం జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ . "మెంబరనే ప్రాసెస్సెస్ ,ఫార్ ఏ గ్రీన్ ఎన్విరాన్మెంట్ ఫ్యూచర్ ప్రాస్పెక్ట్స్ " ముగింపు కార్యక్రమం ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నా రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా విసి హాజరైన విసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ మెంబరిన్ టెక్నాలజీలో రకరకాల టెక్నిక్‌లు ఉన్నాయని చెప్పారు. గ్రౌండ్ వాటర్ పొల్యూషన్ కాకుండా ఉండడానికి ఇది చాలా ఉపయోగ పడుతుందని తెలిపారు.గ్లోబల్ వార్నింగ్ కంట్రోల్ చేయడం కోసం కార్బన్‌డయాక్సైడ్ తగ్గించాలంటే ఈ మెంబరిన్ టెక్నాలజీ చాలా ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు దీనిని ఉపయోగించి విద్యా రంగాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఇండియన్ మెంబరీన్ సొసైటీ 1987 సంవత్సరంలో స్థాపించబడిందన్నారు. ఇలాంటి ప్రోగ్రాములు ప్రతి సంవత్సరం అక్టోబర్ 16.వ తేదీన జరుగుతాయని, ఒక్కో సంవత్సరం ఒక చోట జరుపబడుతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహణ విద్యార్థులకు చాలా ఉపయోగకరమని వీటిని ఉపయోగించుకొని విద్యారంగాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అనంతరం విసి చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కన్వీనర్‌గా ఎస్వీ . సత్యనారాయణ , కో కన్వీనర్‌గా ఆచార్య దిలీప్ కుమార్ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరక్టర్లు, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వసుందర్ , వివిధ కళాశాలల అధ్యాపకులు, బోధన, భోనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మరోసారి వర్షం హెచ్చరిక

'అనంత' ఉత్తర భాగంలో భారీ వర్షసూచన
ఇప్పటి వరకు సాధారణ వర్షపాతమే

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాకు మరో తుఫాను హెచ్చరిక వెలువడింది. ఎప్పుడూలేని విధంగా ఈశాన్య రుతుపవానల సమయంలో అనంతపురం, గుంతకల్లు, గుత్తి ప్రాంతాల్లో భారీ వర్షసూచన ఉన్నట్టు వాతావరణ శాఖ ప్రకటన వెలువరిచింది. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఇప్పటికే ఈనెల 15వ తేదీ నుంచి తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వర్షాలు పడ్డాయి. అయితే ఒక మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలే ఈ రెండు రోజులు పడ్డాయి. ఈనెల 19వ తేదీ మాత్రం పెద్దఎత్తున వర్షాలున్నట్టు వాతావరణ శాఖ ప్రకటన వెలువరిచింది.

ఇప్పటి వరకు ఓ మోస్తరే..

అక్టోబరు మాసంలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 71.2 మిల్లీమీటర్లు అయితే నమోదయిన వర్షపాతం 95 మిల్లీమీటర్లు. సాధారణం కంటే 33.5 మిల్లీమీటర్లు అధికంగా ఈనెలలో వర్షపాతం నమోదయింది. ఇందులో అత్యధికంగా ఈనెల 15వ తేదీ నుంచి జిల్లాలో వర్షపాతం నమోదయింది. తుఫాను ప్రభావంతో 31 మండలాల్లో ఒక మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలే పడ్డాయి. ఈ అక్టోబరు మాసంలో అత్యధికంగా ఆత్మకూరు మండలంలో 207 శాతం అధికంగా వర్షపాతం నమోదయింది. సాధారణ వర్షపాతం ఈ మండలంలో 48.6 మిల్లీమీటర్లు అయితే 149.4 మిల్లీమీటర్లు పడింది. ఆ తరువాత రాయదుర్గంలో 133 శాతం అధికంగా వర్షం పడింది. అక్కడ 58.1 మిల్లీమీటర్లు సాధారణం అయితే 135.1 మిల్లీమీటరు అధికారంగా పడింది. ఉరవకొండలో 144 శాతం అధికంగా వర్షం పడింది. సాధారణం 60.4 మిల్లీమీటర్లు సాధారణం అయితే 147.8 మిల్లీమీటర్లు అధికంగా నమోదయింది. ఇలా బొమ్మనహాళ్ 159 శాతం, డీ.హీరేహాళ్ 173 శాతం అధికంగా వర్షం పడింది.

భారీ వర్షసూచనతో అప్రమత్తం

ఈనెల 17వ తేదీ వరకే తుఫాను ప్రభావమని ముందుగా వాతావరణ శాఖ ప్రకటించింది.అయితే ఈ17వ తేదీ వరకు జిల్లాలో ఓ మోస్తరు నుంచి చిరుజల్లులే పడ్డాయి. ఇది అయిపోయిన తరువాత 18వ తేదీ సాయంత్రం మరో వర్షసూచన ప్రకటన వెలువడింది. అనంతపురం, గుత్తి, గుంతకల్లు ప్రాంతాల్లో ఉరుములు, పిడుగులతో కూడిన వర్షం పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో అధికారులు ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతోపాటు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల సమయంలో విపత్కర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఇప్పటికే జిల్లా కలెక్టరు కార్యాలయంలో కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారుజ ఈ వర్షాలు ఉద్యానపంటలతోపాటు, కంది పంట ఇతర పంటలపై తీవ్ర ప్రభావం చూపనుంది.

గాయపడిన కార్మికుడు గౌరీశంకర్‌ను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

విద్యుదాఘాతంతో ఇంజినీరింగ్ కార్మికుడికి గాయాలు

పరామర్శించిన సిఐటియు నాయకులు, అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరంలోని కమలానగర్‌లో వాటర్ లీకేజీ మరమ్మతులు చేస్తున్న సమయంలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న అవుట్‌సోర్సింగ్ కార్మికుడు గౌరీశంకర్ విద్యుదాఘాతానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో గౌరీ తలకు బలమైన గాయం కావడంతోపాటు శరీర భాగం కాలిపోయింది. ప్రమాద విషయం తెలుసుకున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణ, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం జిల్లా కార్యదర్శి సంజీవరాయుడు, పోతులయ్య, తదితరులు ఆసుపత్రికి చేరుకుని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యూనియన్ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ వైర్ల పరిసర ప్రాంతాల్లో విధులు నిర్వహించే సమయంలో అవసరమైన రక్షణ చర్యలు కల్పించకపోవడంతోనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాపోయారు. గతంలో కూడా అనేకమంది కార్మికులు మృత్యువాత పడిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. అలాగే పైపులైన్ మరమ్మతుల సమయంలో సైతం కార్మికులకు అవసరమైన గ్లౌజులు, తదితర రక్షణ పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో పారిశుధ్య విభాగం నగర అధ్యక్షులు బండారి స్వామి, సుబ్బిరెడ్డి, లోకనాథ్, రామలింగయ్య, శివ, రమణ, తదితరులు ఉన్నారు.

పరామర్శించిన మేయర్, పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్

విద్యుదాఘాతంతో గాయపడిన మున్సిపల్ కార్మికుడు గౌరీశంకర్‌ను మేయర్ మహమ్మద్ వసీంతోపాటు పబ్లిక్ హెల్త్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్‌రెడ్డి వేర్వేరుగా పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీస్తూ మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. పరామర్శించిన వారిలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సతీష్ చంద్రారెడ్డి, అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వర్, కార్పొరేటర్ సైపుల్లా, తదితరులు ఉన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

పెద్దవడుగూరు : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవడుగూరులో శుక్రవారం పూల సాంబశివుడుకు చెందిన ఇల్లు కూలిపోయింది. మూడురోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో పాత ఇల్లు కావడంతో ఒక్కసారిగా పైకప్పు కూలిపోయింది. అయితే ఇంట్లోని భార్యాభర్తలు ఆ సమయంలో వామిదొడ్డిలో పనులు చేసుకునేందుకు వెల్లడంతో ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న విఆర్ఓ అనిల్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చేందుకు కృషి చేస్తామని విఆర్ఓ తెలిపారు.

ఫీజుల ఒత్తిడి నుంచి విద్యార్థులకు రక్షణ కల్పించాలి

ఆర్ఐఒకు ఎస్ఎఫ్ఐ నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల ఒత్తిడి నుంచి విద్యార్థులకు రక్షణ కల్పించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఆర్ఐఓ కార్యాలయంలో ఆర్ఐఒ వెంకటరమణనాయక్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ 2024–25 విద్యా సంవత్సరం పూర్తి కాకముందే దసరా పండగ సెలవుల కోసం ఇంటికి వెళ్లిన విద్యార్థులను కళాశాలలోకి అనుమతించాలంటే మొత్తం ఫీజు చెల్లించాలని యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నాయన్నారు. దీంతో విద్యార్థులతోపాటు తల్లిదండ్రులు మానసికంగా, నైతికంగా ఒత్తిడి గురి చేస్తున్నారు. ముఖ్యంగా జిల్లాలోని ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిబంధనల ఆధారంగా విడతలవారీగా ఫీజులు వసూలు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పరీక్ష ఫీజు పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఫీజుల దందాను అరికట్టేందుకు ప్రత్యేక ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయా, ప్రత్యేక టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని, ఫీజుల కోసం వేధిస్తున్న కళాశాలలపై నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ఐఒ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్ ఉపాధ్యక్షుడు గణేష్ పట్టణ నాయకులు సాయి, విజయ్, జగదీష్,రాఘవ తదితరులు పాల్గొన్నారు

ఆర్ఐఒ వెంకటరమణనాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

రాపిడో, ఓలా కంపెనీలను నిషేధించాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ధర్నా చేస్తున్న సిఐటియు నాయకులు, ఆటో డ్రైవర్లు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ఆటో కార్మికుల ఉపాధిని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న రాపిడో, ఓలా, ఉబర్ వంటి కంపెనీలను నిషేధించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, భగత్‌సింగ్ ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు, కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ముందుగా పాత తహశీల్దార్ కార్యాలయం నుంచి సప్తగిరి, సంగమేశ్వర్ సర్కిళ్ల మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాకేంద్రంలో అనేక మంది నిరుద్యోగ యువత ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిసోతందన్నారు. అలాంటి ఆటో డ్రైవర్ల కడుపులు కొడుతూ ర్యాపిడో, ఓలా, ఉబర్ వంటి సంస్థలు దోపిడీని ప్రోత్సహిస్తూ డ్రైవర్ల మధ్య చిచ్చు పెడుతున్నాయని వాపోయారు. ఆటో డ్రైవర్ల కళ్ల ముందే ఆన్‌లైన్ ద్వారా బాడుగలను తన్నుకుంటూ పోతుంటే చూస్తూ ఆవేదన చెందుతున్నారన్నారు. రోజూ ఆటోస్టాండ్‌లో గంటల తరబడి వేచి ఉన్నా కనీసం రూ.300 రావడం లేదన్నారు. ఓవైపు పెరిగిన పెట్రోల్ ధరలు, మరోవైపు ఆటో ఫైనాన్స్ వేధింపులు తట్టుకోలేక చాలామంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై వేస్తున్న భారాలను తక్షణం ఉపసంహరించుకోవడంతోపాటు రాపిడో, ఉబర్, ఓలా వంటి సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, ప్రకాష్‌రెడ్డి, శ్రీనివాసులు, విశ్వ, మురళి, రామాంజనేయులు, ఆదినారాయణ, ఆజంబాషా, శివప్రసాద్, భవాని, శ్రీనివాసులు, లింగారెడ్డి, కుమార్, పెద్దసంఖ్యలో ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి జిల్లా మెడికోలు

ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన జిల్లా మెడికోలను అభినందిస్తున్న మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మాణిక్యరావు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు చెందిన వైద్య విద్యార్థులు జానకి, దివ్యతేజ్, దివ్య శేకావత్ జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మాణిక్యరావు తెలిపారు. ఈమేరకు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన మెడికోలను స్థానిక కార్యాలయంలో శుక్రవారం అభినందించారు. మెడికల్ కళాశాలకు చెందిన వైద్య విద్యార్థులకు జాతీయ శిబిరానికి ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమన్నారు. వీరు ఈనెల 21నుంచి 27వ తేదీ వరకూ హర్యానా రాష్ట్రంలోని మీరాపూర్, రివారిలో ఉన్న ఇందిరాగాంధీ యూనివర్సిటీలో భారతదేశ యువజన సర్వీసుల క్రీడా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధుల నివారణ

ఫాగింగ్ చేస్తున్న పారిశుధ్య సిబ్బంది

ప్రజాశక్తి-రాయదుర్గం

వర్షం నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే వ్యాధులు దరిచేరవని ఆరోగ్య విద్య నిపుణులు కెంచే లక్ష్మీనారాయణ సూచించారు. 'స్వచ్ఛ రాయదుర్గ..ం స్వస్థ రాయదుర్గం' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో గ్రూపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు వర్షాలు కురిసిన నేపథ్యంలో దోమల ఉత్పత్తి పెరిగే ప్రమాదం ఉందన్నారు. కావున ఇళ్లల్లోని మిద్దెపై పాత గిన్నెలు, చెంబులు, కొబ్బరి చిప్పలు, టైర్లు, ఫ్లవర్ వాజ్‌ల్లో వర్షం నీటిని తొలగించుకోవాలని సూచించారు. ఈగలు, దోమలు లేకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా అతిసారం, టైఫాయిడ్, కామెర్లు, డెంగ్యూ, మలేరియా నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీ రవికుమార్, ఆరోగ్య పర్యవేక్షకురాలు శాంతకుమారి, లక్ష్మి, హెల్త్ సెక్రెటరీలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయండి : సిపిఎం

పోస్టర్లను విడుదల చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

జిల్లాలో సాగునీటి సమస్యల సాధన కోసం సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సర్కిల్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఎకరాకూ తుంగభద్ర, హంద్రీనీవా జలాలను అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కూడేరు మండలంలోని చెరువులన్నింటికీ నీరు ఇచ్చి ప్రతి ఎకరాకు సాగునీరు అందజేయాలన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సిపిఎం బస్సుయాత్రలో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కరీం, మల్లికార్జున, సిఐటియు, హమాలీ యూనియన్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

సివిఆర్‌టి కళాశాలపై చర్యలు తీసుకోవాలి

కళాశాల ముందు జెసి ప్రభాకర్‌రెడ్డి ధర్నా

న్యాక్ టీం అధికారితో మాట్లాడుతున్న జెసి ప్రభాకర్ రెడ్డి

పజాశక్తి-తాడిపత్రి

విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తున్న పట్టణంలోని సివిఆర్‌టి కళాశాలపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సివిఆర్‌టి కళాశాల యాజమాన్యం అధిక ఫీజులు వసూలు చేస్తూ సర్టిఫికెట్లు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందంటూ విద్యార్థులు శుక్రవారం స్థానిక కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. వీరికి జెసి ప్రభాకర్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్న సివిఆర్‌టి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కాలేజీలో జరుగుతున్న అవినీతిపై రాతపూర్వకంగా న్యాక్ బృందానికి జెసి ప్రభాకర్‌రెడ్డి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇందుకు న్యాక్ టీమ్ అధికారులు స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు.

ఎస్ఐ నగేష్‌కు సన్మానం



ఎస్ఐను సన్మానిస్తున్న వైసిపి నాయకులు

కుందుర్పి : మండల నూతన ఎస్ఐగా పదవీ బాధ్యతలు చేపట్టిన నగేష్‌ను వైసిపి నాయకులు శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, సర్పంచి మారుతీశ్వరిరామమూర్తి, వార్డు మెంబర్లు, మంజునాథ, వైబి.దుర్గమ్మ తనయుడు హనుమంతురాయుడు, మాజీ స్కూల్ కమిటీ ఛైర్మన్ లక్ష్మణమూర్తి, నాయకులు నరేష్, రాజు, మాజీ సర్పంచి పెద్ద నరసింహప్ప, ఎంఆర్‌పిఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధి నిర్మూలనపై అవగాహన

యాడికి : జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో విద్యార్థులకు కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ పారా మెడికల్ అధికారి మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు, అరికాళ్లలో స్పర్శ లేకపోవడం, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి, కాళ్ల వేళ్లు వంకర తిరిగి అంగవైకల్యం రావడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రామ్‌ప్రసాద్‌గౌడ్, విజన్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: GOOTY

I.P.No: 17/2024

BETWEEN:
1] Gonuguntla Jayasree
2] Konapuram Bhaskar Naidu...PETITIONERS
AND
1]Koppala Christopher
2]S.Archana Karwa ...RESPONDENTS

1వ రెస్పాండెంట్‌కు నోటీసు

To,
R1: Koppala Christopher, S/o Late Koppula Simon, R/o D.No.13/165-122A, Behind Sankarananda Degree College, Koya Nagar, Guntakal, Ananthapuramu Dist.

అర్జీదారుల నుండి 1వ ప్రతివాది అయిన నీవు అప్పు తీసుకొని వారికి అప్పు తిరిగి చెల్లించకుండా 2వ ప్రతివాదికి పిటిషన్ షెడ్యూలు ఆస్తిని 13-02-2024 తేదిన విక్రయించి రిజిష్టరు చేయించినందున నిన్ను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోర్టు నందు అర్జీ దాఖలు చేయడమైనది. నీవు అర్జీదారులు కోర్టు ద్వారా పంపిన నోటీసులను తీసుకొనక వున్నందున ఈ ప్రకటన ద్వారా నీకు నోటీసు జారీ చేయడమైనది.

కావున నీవు 28-10-2024వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఏవైనా ఆక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలయును. అట్లు లేని యెడల నీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలుపడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా: 28.10.2024

పి.డి.రత్నం,
అర్జీదారుల వకీలు.
ఫోన్ నెం. 9395599991

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు ఆధ్వర్యంలో రెగ్యులర్ కార్మికుల ధర్నా

ధర్నాలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

నగరపాలక సంస్థలో పని చేస్తున్న రెగ్యులర్, ఎన్ఎంఆర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎటిఎం నాగరాజు, కె.నాగభూషణ డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రెగ్యులర్ కార్మికుల యూనియన్ నాయకులు ఎల్.ముత్తురాజు అధ్యక్షతన శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిపాలన భవనం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెగ్యులర్, ఎన్ఎంఆర్ కార్మికులకు సరెండర్ లీవులు, పనిముట్లు, రక్షణ పరికరాలు, యూనిఫామ్, కుట్టుకూళ్లు, చెప్పులు, సబ్బులు, పరకలు, ఇంక్రిమెంట్లను సకాలంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్ఎంఆర్ కార్మికులకు డిఎ, ఐఆర్‌తోపాటు బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు, ఇల్లు ఇవ్వాలని, పదవీ విరమణ పొందిన 200 మంది రెగ్యులర్ కార్మికుల స్థానంలో నూతన కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కమిషనర్ రామలింగేశ్వరకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బత్తల ఆదినారాయణ, రెగ్యులర్ యూనియన్ నగర కోశాధికారి నారాయణస్వామి, నగర అధ్యక్ష, కార్యదర్శులు బండారు ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, నగర కోశాధికారి లక్ష్మీనరసమ్మ, కమిటీ సభ్యులు ఆనంద్, కౌసల్య, ముత్యాలమ్మ, గంగాలక్ష్మి, అంజినమ్మ, పుల్లన్న, పెద్దక్క, కార్మికులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ ఎంహెచ్‌ఒపై చర్యలు తీసుకోవాలి

మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు -4వరోజుకు చేరుకున్న మున్సిపల్ కార్మికుల నిరసన



నిరసనలో మాట్లాడుతున్న మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు కేవలం రూ.60వేల పనిముట్లు తెచ్చి రూ.5లక్షలు ఖర్చు పెట్టినట్లు చెబుతున్న నగరపాలక సంస్థ ఎంహెచ్ఒ విష్ణుమూర్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు డిమాండ్ చేశారు. పనిముట్ల కొనుగోలులో జరిగిన అవినీతిపై విచారించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరసన 4వరోజు శుక్రవారం కూడా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్దిపాటి అరకొర పనిముట్లను కూడా గోడౌన్‌లోనే ఉంచడానికి తెప్పించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. కార్మికులకు పనిముట్లు కొనగోలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో అలుపెరుగని పోరాటం చేస్తున్నా అధికారులు, పాలకవర్గానికి చీమకుట్టినట్టైనా లేదన్నారు. నగరంలో వరదలు వచ్చినప్పుడు సైతం పనిముట్లు, ఆహారం కోసం రూ.లక్షలు ఖర్చు చేసినట్లు బిల్లులు చేసుకున్నారని పత్రికల్లో వస్తున్నా చర్యలు తీసుకున్న దాఖలాలే లేవన్నారు. ఇప్పటికైనా అపరిష్కృతంగా ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ జోక్యం చేసుకుని కార్మికుల సమస్యలను పరిష్కరించడంతోపాటు అక్రమాలకు పాల్పడుతున్న హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలి

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల డిమాండ్

సమావేశంలో సమస్యలను ఏకరువు పెడుతున్న సభ్యులు

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు సభ్యులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి శ్రీదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా విద్యుత్ శాఖ ఎఇ షఫీవుద్దీన్ మాట్లాడుతుండగా సభ్యులు అడ్డుకున్నారు. ముందుగా తమగ్రామాల్లో విద్యుత్ సమస్య రాకుండా చూడాలని చింతలచెరువు, తెలికి, మేడిమాకులపల్లి గ్రామాల ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. ఇందుకు ఎఇ స్పందిస్తూ మిడుతూరు నుంచి ఆరు పీడర్ల ద్వారా విద్యుత్తు లైను ఏర్పాటైన వెంటనే గ్రామాలకు 24గంటలపాటు విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని వివరణ ఇచ్చారు. పెద్దవడుగూరులో వీధిదీపాలను ఏర్పాటు చేయాలంటే ప్రయివేటు వ్యక్తుల ద్వారా వేయిస్తుండటంతో తలకుమించి భారం అవుతోందని సర్పంచి వరలక్ష్మి భర్త సుంకన్న తెలిపారు. ఇందుకు స్పందించిన ఎఇ మాట్లాడుతూ ఉన్నతాధికారులతో చర్చించి చూస్తామని సమాధానం ఇచ్చారు. వీటితోపాటు అనేక సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉపారాణి, జడ్పిటిసి భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ ఉపారాణి, ఎంపిడిఒ బారెన్‌సాహెబ్, ఇఒఆర్‌డి నరసింహారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజినీర్ ఆంజనేయులు, విద్యాధికారి రాముడు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, పుల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి క్లినిక్‌ను శాశ్వతంగా మూసివేయాలి

విలేకరులతో మాట్లాడుతున్న ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-గుత్తి

పట్టణంలో అనుమతులు లేకుండా పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న శ్రీలక్ష్మి క్లినిక్‌ను అధికారులు శాశ్వతంగా మూసివేయాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, ఎపి ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు అంజన ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి జి.రామదాసు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గుత్తిలోని తురకపల్లి రోడ్డులో ఆర్ఎంపి వైద్యుడు శేఖర్ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వ వైద్యుడు పేరు మీద శ్రీలక్ష్మి క్లినిక్‌ను నిర్వహిస్తున్నాడన్నారు. సంబంధిత క్లినిక్‌లో ఆర్ఎంపి వైద్యుడు అన్ని చికిత్సలు నిర్వహిస్తున్నాడని చెప్పారు. ఆర్ఎంపీ వైద్యుడు ఇచ్చిన అధిక మోతాదు మాత్రలు, ఇంజక్షన్లు తీసుకోవడం వల్ల గతంలో పలువురు మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు. క్లినిక్‌పై పలువురు ఫిర్యాదు చేయడంతోపాటు దినపత్రికల్లో కథనం రావడంతో స్పందించిన ఉన్నతాధికారులు నాలుగు రోజుల క్రితం సీజ్ చేశారని చెప్పారు. క్లినిక్‌ను భవిష్యత్తులో తెరవకుండా శాశ్వతంగా మూసివేయాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఆర్‌పిఎస్ మండల, పట్టణ అధ్యక్షులు లాలెప్ప, హరి, కార్యదర్శి కరిడికొండ శివ, నాయకులు రామాంజి, లోకనాథ్, ఓబులేసు, ఓబులరావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులపై విచారణ

గార్లదిన్నె : మండల పరిధిలోని ఇల్లూరు, ఎర్రగుంట్ల గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దాడుల్లో నమోదైన అట్రాసిటీ కేసులపై అనంతపురం డీఎస్పీ వెంకటేశ్వర్లు శుక్రవారం విచారించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చిన్నచిన్న గొడవలకు కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరిగితే నష్టపోతారన్నారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామస్తులే చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గార్లదిన్నె ఎస్ఐ గౌస్, సిబ్బంది పాల్గొన్నారు.

రేకులషెడ్డు ఏర్పాటుకు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

గుత్తి : మండలంలోని బేతాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రేకులషెడ్డు నిర్మాణానికి దాతలు సాయం అందించారు. ఇందుకు సంబంధించిన రూ.18వేల నగదును హెచ్‌ఎం.మహాలక్ష్మికి దాతలు శుక్రవారం అందించారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత ఉంది. 6వ తరగతి విద్యార్థులకు తరగతి నిర్మించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు దాతల సాయం కోరారు. దీంతో స్పందించిన గ్రామానికి చెందిన బొలిశెట్టివిజయకష్ణ, వెంకటశివరామకష్ణ, మచ్చ ముఖేష్, అశోక్ కుమార్,నాగరాజు, నవజీవన్లు రూ.18వేలు సమకూర్చి హెచ్‌ఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు రామకృష్ణయ్య, సులోచన, శివప్రసాద్, సాధన, రవీంద్రనాథ్‌రెడ్డి, సుజాత, మాదన్న, నరేంద్రనాథ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శింగనమల : మండల పరిధిలోని సోదనపల్లి పాఠశాలలో విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా తరిమెల వైద్యాధికారి శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ ప్రసాద్ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం.సురేష్‌బాబు, ఉపాధ్యాయులు వివేకానంద, మధుసూదన్‌రెడ్డి, బైప్‌రెడ్డి, రాజేష్, రుక్మిణీ, పరిమళ, రజిని, హేమలత, సూపర్‌వైజర్ అశ్వర్థనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యాడికి : జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని కోన ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి డివిజన్ జిపిఎంఒఒ మధుసూదనరాజు దాదాపు 121మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 11 మందికి కంటి అద్దాలు అవసరమైనట్లు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు ఎల్ఎస్.పవన్‌కుమార్, ఫిజికల్ డైరెక్టర్ చిన్నఓబులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు

డి.హీరేహాళ్ : మండలంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవని సిఐ వెంకటరమణ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు కళ్లెం గ్రామానికి చెందిన టిడిపి, వైసిపి నాయకులను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈమధ్యకాలంలో ఇరువర్గాల నడుమ గొడవలు జరుగుతుండడంతో ఎస్పీ సూచనల మేరకు 26 మందిపై బైండోవర్ చేసు నమోదు చేశారు. తర్వాత తహశీల్దార్ ముందు హాజరుపరిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండ రూరల్ సిఐకు సన్మానం

ఉరవకొండ : ఉరవకొండ రూరల్ సిఐగా బాధ్యతలు చేపట్టిన చిన్నగౌస్‌ను దళిత, గిరిజన హక్కుల సాధన సమితి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి పూలమాలలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాల్తూరు ఆనందరాజు, డిజిహెచ్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బి.సాకే రమేష్, జిల్లా అధికార ప్రతినిధి సోమశేఖర్, ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంద్రావతి గంగాధర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు కోనాపురం ఎర్రిస్వామి, కడమలకుంట పురుషోత్తం, మూలగిరిపల్లి రామాంజి, కొకుంట్ల ధనుంజయ, షేఖానుపల్లి



సిఐను సన్మానిస్తున్న నాయకులు

గుత్తి యువతికి రూ.1.20కోట్ల వేతనంతో ఉద్యోగం

జ్యోత్స్న

గుత్తి : మండలంలోని లచ్చానుపల్లి గ్రామానికి చెందిన జ్యోత్స్న రూ.1.20కోట్ల వార్షిక వేతన ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైంది. లచ్చానుపల్లి గ్రామానికి చెందిన గుత్తి కోర్టులో ప్రభుత్వ న్యాయవాది(ఏజీపీ) పీవీ.తిమ్మారెడ్డి, పాటిల్ పార్వతమ్మ దంపతుల కుమార్తె జ్యోత్స్న 1 నుంచి 10వ తరగతి వరకూ పట్టణంలోని మహర్షి దయానంద గురుకుల పాఠశాల, కర్నూలులోని మాంటెస్సో జూనియర్ కళాశాలలో ఇంటర్, గుత్తి గేట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ చదివింది. అనంతరం అమెరికాలోని బ్రీడ్ షోర్ట్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తిచేసి అక్కడ క్యాంపస్ సెలక్షన్‌లో విన్నెబాగో ఇండస్ట్రీస్ అనే కంపెనీలో ఉద్యోగానికి ఎంపికైంది. చిన్న గ్రామం నుంచి బాగా చదువుకుని భారీ ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికైన జ్యోత్స్నను బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు. సన్నిహితులు అభినందించారు.

22 నుంచి ఆధార్‌క్యాంపులు

నార్పల : ఈనెల 22 నుంచి 25తేదీ వరకూ మండలంలో ఆధార్ మొబైల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ గంగావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కేసేపల్లి, చామలూరు, నడిమిదొడ్డి, నాయనపల్లి సచివాలయాల పరిధిలో ఆధార్ మొబైల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులు చేయాలనుకునే వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యల్లనూరు : మండల కేంద్రంలోని సచివాలయం-1లో ఈనెల 22 నుంచి 26వ తేదీ వరకూ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పెద్దవడుగూరు ఎస్ఐగా ఆంజనేయులు

పెద్దవడుగూరు : మండల నూతన ఎస్ఐగా ఆంజనేయులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. ప్రజలతో మమేకమై ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను కాపాడుతానన్నారు.

జాతీయ పోటీలకు గేట్స్ విద్యార్థి

విష్ణువర్ధన్

గుత్తి : జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడలకు గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఓ విద్యార్థి ఎంపికయ్యాడు. అనంతపురం జెఎన్‌టియు ఆధ్వర్యంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఇంటర్ యూనివర్సిటీ జరిగిన ఫుట్‌బాల్ సెలక్షన్లలో గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆఖరి సంవత్సరం ఇఇఇ చదువుతున్న విష్ణువర్ధన్ ఎంపికైనట్లు జెఎన్‌టియు స్పోర్ట్స్ కౌన్సిల్ కార్యదర్శి జోజిరెడ్డి తెలిపారు. జాతీయ క్రీడలకు ఎంపికైన విష్ణువర్ధన్‌ను గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వికె.పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ జోయల్ విజయానంద్ అభినందించారు.

వాహనాల తనిఖీ

గుత్తి : పట్టణంలోని పలు ప్రాంతాల్లో అనంతపురం మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ డి.మనోహర్‌రెడ్డి శుక్రవారం విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెండు బొలేరో వాహనాలు, కారు, ఆటో, లారీ, 407 వాహనాలను పట్టుకున్నారు. ఒక్కొక్క వాహన డ్రైవర్‌కు రూ.2,500 చొప్పున జరిమానా విధించినట్లు ఎంవిఐ తెలిపారు.

ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారిగా ఆంజనేయులు

రాయదుర్గం : ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారిగా రాయదుర్గానికి చెందిన ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చేస్తున్న విద్యార్థి ఉద్యమాలు, సేవాభావాన్ని గుర్తించి జిల్లా కోశాధికారిగా ఎన్నుకున్నందుకు ఎఐఎస్ఎఫ్, సిపిఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

20న 'విమలాశాంతి' ప్రదానోత్సవ సభ

అనంతపురం : నగరంలోని ఎన్‌జిఒ హోమ్‌లో ఈనెల 20న విమలాశాంతి సాహిత్య పురస్కార ప్రదానోత్సవ సభ నిర్వహించనున్నట్లు విమలాశాంతి సాహిత్య సేవాసమితి ఛైర్మన్ శాంతి నారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాయలసీమలోని మేధావులు, కవులు, కళాకారులు సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

గోడపత్రికలు ఆవిష్కరణ

పెద్దవడుగూరు : అంగన్వాడీ కేంద్రాలతోపాటు కుటుంబాల్లో తప్పక మునగాకు పొడిని వాడి ఆరోగ్యాలను కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. ఇందులో భాగంగా మునగ ఆకు తీసుకోవడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి, జడ్పీటీసీ భాస్కరరెడ్డి, ఎంపిడిఒ బారెన్‌సాహెబ్, ఇఒఆర్‌డి నరసింహారెడ్డి, ఎపిఒ పుల్లారెడ్డి, ఐసిడిఎస్ సూపర్‌వైజరు వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

'విద్యా విధానాన్ని మద్యం విధానంగా మార్చిన ప్రభుత్వం'

అనంతపురం : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యా విధానాన్ని మద్యం విధానంగా మార్చిందని వైసిపి విద్యార్థి విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్‌యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. ప్రభుత్వం బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం కళాశాలల్లో మద్యం టెండర్లు నిర్వహించడం బాధాకరమన్నారు. విశ్వవిద్యాలయంలో మద్యం లాటరీలు, గవర్నమెంట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లేకపోవడం, ఐబీ సిలబస్ తీసివేయాలనే కుట్ర, కార్పొరేట్ విద్యా వ్యవస్థని బలోపేతం చేసే దిశగా నీట్ ఐఐటి విద్యార్థులను నారాయణ లాంటి కార్పొరేట్ కళాశాలలకు తరలించేందుకు నిర్ణయాలు తీసుకోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తన విధానాలను మార్చుకోవాలని హితవు పలికారు.

25న మండల సర్వసభ్య సమావేశం

యల్లనూరు : ఈనెల 25న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పకుండా హాజరు కావాలని కోరారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన

తాడిపత్రి రూరల్ : తాడిపత్రి రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ వద్ద ఏఎస్ఐ గౌస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. వీటితోపాటు వాహనాల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని, ద్విచక్ర వాహనాలపై ట్రిబుల్ రైడింగ్ చేయకూడదని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, పరిమితికి మించిన వేగంతో వెళ్లొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బెంగళూరు రోడ్డు ప్రమాదంలో వైద్య విద్యార్థి మృతి



చైతన్య (పాతచిత్రం)

ఉరవకొండ : మండలంలోని మోపిడి గ్రామానికి చెందిన రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్టు అధినేత నర్రా కేసన్న, మాజీ సర్పంచి నర్రా సుజాత దంపతుల కుమారుడు నర్రా చైతన్య శుక్రవారం బెంగళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. నర్రా కేసన్న దంపతులు ఉరవకొండ నియోజకవర్గ ప్రజలతోపాటు ఇతర ప్రాంతాల వారికి స్వచ్ఛందంగా ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. 24 గంటలు ప్రజాసేవ గురించి ఆలోచించే నర్రా కేసన్న దంపతులు వారి కుమారుడు నర్రా చైతన్యను ఎంబిబిఎస్‌లో చేర్పించారు. ప్రస్తుతం ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న నర్రా చైతన్య రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో నర్రా కేసన్న కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

ద్విచక్ర వాహనానికి నిప్పు

కళ్యాణదుర్గం రూరల్ : మండల పరిధిలోని దాసంపల్లి గ్రామంలో గంగాధర్‌కు చెందిన ద్విచక్ర వాహనానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. గురువారం రాత్రి గంగాధర్ ఎప్పటిలాగే తన ఇంటి ముందు బైకును పార్క్ చేశాడు. గమనించిన దుండగులు బైకుపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాట్లాడుతున్న బొమ్మనహాల్ అధికారులు

రీసర్వే సమస్యలపై గ్రామసభలు

బొమ్మనహాల్ : మండలంలోని బొమ్మనహాల్‌తోపాటు ఉంతకల్లు గ్రామాల్లో రీసర్వే సమస్యలపై శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగా పలువురు రైతులు పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఆయా అర్జీలను పరిశీలించి వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తమశీల్దార్ మునివేలు, జిల్లా సర్వేయర్ సూర్యనారాయణరెడ్డి, టిడిపి నాయకులు మల్లికార్జున, అనిల్‌కుమార్, ఉంతకళ్లు సర్పంచి ముక్కన్న, రైతులు పాల్గొన్నారు.

పామిడి : మండలంలోని సొరకాయలపేట, నెమల్లపల్లి గ్రామాల్లో తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం రీసర్వేపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకూ 10 గ్రామాల్లో రీసర్వే పూర్తయినట్లు తెలిపారు. రీసర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే లిఖిత పూర్వంగా ఫిర్యాదు చేస్తే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పరిపాలన అధికారులు, సచివాలయ సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : రీసర్వేపై గ్రామాల్లో చేపట్టిన గ్రామసభల్లో అర్జీలు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని తహశీల్దార్ ఈరమ్మ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని అంకంపేట, కృష్ణాపురం గ్రామాల్లో రీసర్వేపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భూ సమస్యలు ఉన్న రైతులు, ఉమ్మడి ఎల్పీ నెంబర్లు ఉన్న రైతులు, పాత సర్వే నెంబర్లు సవరణ, విస్తీర్ణంలో తేడా, దారి సమస్యలు ఉన్న రైతులు అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిటి దివాకర్‌రెడ్డి, మండల సర్వేయర్ శ్యామల, ఆర్ఐ వరలక్ష్మి, వీఆర్వో అమర్‌నాథ్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

యల్లనూరు : మండల పరిధిలోని 85 నిట్టూరు, కాచర్లకుంట గ్రామాలో రెవెన్యూ అధికారులు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో రీసర్వే జరిగినందు వల్ల ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వాసుదేవరరావు, ఆర్ఐ నారాయణమ్మ, మండల సర్వేయర్ శర్వాణి, విఆర్ఒలు, విలేజ్ సర్వేయర్లు రైతులు పాల్గొన్నారు.

'పల్లె పండుగ' పనులను 'ఉపాధి' కూలీలతోనే చేయించాలి

ఉరవకొండ : గ్రామీణ ప్రాంతాల్లో పల్లె పండగ కార్యక్రమం కింద చేపట్టబోయే పనులను ఉపాధి హామీ కూలీలతోనే చేయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎంబి.చిన్నరాయుడు, రాష్ట్ర సమితి సభ్యురాలు నారాయణమ్మ, సిపిఐ సీనియర్ నాయకులు గన్నె మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సిమెంటు, బీటీ రోడ్లు, ప్రహరీలు, గోకులాలు, తదితర పనులకు భూమిపూజలు చేస్తున్నారన్నారు. ఆయా పనులను తప్పకుండా ఉపాధి కూలీలతోనే పని చేయిస్తే వారికి ఉపాధి దొరుకుతుందన్నారు. లేనిపక్షంపలో ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం మేట్ల సంఘం నాయకులు వై.గోవిందప్ప, వ్యకాసం నియోజకవర్గ అధ్యక్షులు మల్‌రాయుడు, మహిళా నాయకురాళ్లు సంజమ్మ, వన్నూరమ్మ, మేట్ల సంఘం నాయకులు లింగన్న, నాగప్ప, ప్రకాష్, సిపిఐ నాయకులు రమణ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు, బుక్కరాయసముద్రం మండలాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

కొనసాగిన 'పల్లె పండుగ'

ప్రజాశక్తి-నార్పల

మండల పరిధిలోని బొందలవాడ, సిద్ధిరాచర్ల, గడ్డంనాగేపల్లి గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో సీపీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ గంగావతి, ఇఒఆర్‌డి శైలజారాణి, ఎపిఒ ఎర్రమ్మ, టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకటనరసానాయుడు, సిద్ధిరాచర్ల సర్పంచి రామాంజనేయులు, గడ్డంనాగేపల్లి సర్పంచి నాగన్న, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, శ్రీహర్ష, కుళ్లాయప్ప, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు : మండల పరిధిలోని ఎస్.గూడూరు, తక్కళ్లపల్లి, గాండ్లపాడు, కొండేపల్లి పంచాయతీల్లో గురువారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టనున్న నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఆధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, ఎంపిడిఒ అలివేలమ్మ, ఎపిఒ చెన్నకేశవులు, సర్పంచులు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : మండలంలోని వెంకటాపురం, బొమ్మలాటపల్లి, దయ్యాలకుంటపల్లి గ్రామపంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి సునీత, సర్పంచులు వసంతకుమార్, సుధాకర్‌రెడ్డి, ఎంపిడిఒ సొలమాన్‌రాజ్, ఇఒఆర్‌డి సదాశివ, పిఆర్ జెఇ మద్దిలేటి, ఎపిఒ పోలేరయ్య, పంచాయతీ సెక్రటరీలు ఖాదర్‌బాషా, నీరజ, భారతి, నాయకులు జొన్నా రామయ్య, బుల్లే నారాయణస్వామి, బండి ఆదినారాయణ, దయ్యాలకుంటపల్లి పెద్దప్ప, ఎంపిటిసి వెంకటశివారెడ్డి, వడియంపేట సర్పంచి నాగార్జున, ఎం.వెంకటరెడ్డి, వై.శివారెడ్డి, బి.నారాయణరెడ్డి, జనసేన నాయకులు జి.ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

శింగనమల : మండల పరిధిలోని రాచేపల్లి, నాయనవారిపల్లి గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సుమారు రూ.10లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ నిర్మలకుమారి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సర్పంచి రమణమ్మ, టిడిపి నాయకులు గుర్రం లక్ష్మీనారాయణ, ఇఒఆర్‌డి వెంకటలక్ష్మి, ఎపిఒ శ్రీదేవి, ఇసి దామోదర్, పంచాయతీ కార్యదర్శి ఓబిరెడ్డి, వీఆర్వో నాగేంద్ర, టిడిపి నాయకులు రాచేపల్లి సాంబ, నాగేంద్ర, గంగన్న, ఓబులేసు, పెద్దయ్య, రమాదేవి, రామాంజనేయులు, మల్లికార్జున, ప్రసాద్, బాబు, ఆంజనేయులు, జి.పుల్లయ్య, చిన్న ఆది, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : మండల పరిధిలోని తలుపూరు, సింగంపల్లి, సింగంపల్లి తండా పంచాయతీల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సీసీ రోడ్ల నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహా, విస్తరణ అధికారిణి కమ్మక్క, మండల నీటి సరఫరా శాఖ అధికారి శివకుమార్, ఎపిఒ సుజాత, పంచాయతీ కార్యదర్శులు మక్బుల్‌బాషా, శిరీషా, మూకాంబిక, వీఆర్వోలు నాగప్రసాద్, సుధాకర్‌రెడ్డి, టిఎలు ఈశ్వరమ్మ, నాగార్జున, ఫీల్డ్ అసిస్టెంట్లు అభి, విజయ్, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండలంలోని సొరకాయలపేట, కండ్లపల్లి గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా రూ.20లక్షల అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేజోష్ణ, విస్తరణాధికారి కృష్ణకుమార్, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, ముసిలిరెడ్డి, సర్పంచి నాగేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : మండల పరిధిలోని శ్రీరంగపురం, నక్కలపల్లి గ్రామాల్లో శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సీసీ రోడ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎంపిడిఒ లక్ష్మీనారాయణ, టిడిపి నాయకులు వెంకట్రామిరెడ్డి, అర్జున్‌రెడ్డి, కేశవరెడ్డి, ప్రతాపరెడ్డి, వసూరు, ప్రకాష్, పిఆర్ ఇంజనీర్ పరశురామ్, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నార్పల, పుట్లూరు, శింగనమల మండలాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ వెంకటరమణ

ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

బొమ్మనహాల్ : మండలవ్యాప్తంగా ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ వెంకటరమణ సూచించారు. శుక్రవారం మండలంలోని పలు ఆలయాలకు సంబంధించిన ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే ఆలయాలు, పాఠశాలల సమీపంలో బెల్ట్ షాపులుగానీ, మద్యం షాపులు కానీ ఏర్పాటు చేస్తే తమకు సమచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నబిరసూల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

బుక్కరాయసముద్రం : దీపావళి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయనున్న టపాసుల విక్రయదారులు నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని తహశీల్దార్ పుణ్యవతి, సిఐ కరుణాకర్ హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రంలో క్రాకర్లు ఏర్పాటు చేసే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టపాసుల విక్రయ స్థలంలో భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా అధిక ధరలకు టపాసులను విక్రయించరాదన్నారు. ఎవరు నిబంధనలు అతిక్రమించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు పి.కొత్తపల్లి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థలాలను పరిశీలిస్తున్న అధికారులు

రైతులు ఇకెవైసి చేయించుకోండి

యల్లనూరు : ఎడిసిసి సహకార సంఘం సొసైటీ అనుబంధం బ్యాంకులు డిజిటలైజేషన్ చేస్తున్న నేపథ్యంలో రైతులందరూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సహకార సొసైటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎడిసిసి బ్యాంకులోని రైతులందరూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకుని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇఒ వీరనారప్ప, క్లర్క్ రమణ, తదితరులు పాల్గొన్నారు.